Web & Epaper : www. aksharasodhana.com

# అక్షర శోధన

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

తెలుగు దినపత్రిక

సోమవారం, 7 ఎప్రిల్ 2025 సంపుటి : 02 సంచిక : 52 పేజీలు : 4 వెల : 2/- Web& Epaper : www. aksharasodhana.com

## జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరించండి

**- రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ**

**హైదరాబాద్** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. రాష్ట్రంలోని వివిధ జాతీయ రమదారి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మరో 2500 కిలోమీటర్లకుపైగా జాతీయ రహదారులను నిర్మించిందన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుందన్నారు. ప్రస్తుతం రూ. 12,619 కోట్ల వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న లేదా నిర్మించబడుతున్న 16 జాతీయ రహదారి ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని కిషన్ రెడ్డి తన లేఖలో తెలిపారు.


ఈ ప్రాజెక్టులకు మొత్తం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమినే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి స్వాధీనం చేసిందని ఇంకా 646.432 హెక్టార్లు మిగిలిన ఉన్నాయని వెల్లడించారు. ఇలాంటి ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా రవాణా వ్యవస్థ మెరుగుపడి.. పారిశ్రామికాభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధించిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ చూపి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణాలను గడువులోకా పూర్తి చేసేలా సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన లేఖలో కోరారు.

## వైభవంగా భద్రాద్రి

# సీతారాముల కల్యాణం

- సీఎం రేవంత్ పట్టువస్త్రాల సమర్పణ
- సీఎం హోదాలో తొలిసారి భద్రచాలానికి రేవంత్ రెడ్డి
- వేలాదిగా తరలివచ్చిన రామ భక్తులు





**భద్రాచలం** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆకాశమంత పందిరి భూదేవంత అరుగుపై మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.13 గంటలకు భద్రాద్రి సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మిథిలా మండపంలో జరిగిన భద్రాద్రి రామయ్య పెళ్లిని తిలకించడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. మిథిలా స్టేడియంలో ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు కల్యాణ క్రతువు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే 12.03 నిమిషాలకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం కాగా జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతమైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12.13 నిమిషాలకు రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అని కూడా అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి. భద్రాద్రి సీతారామ కల్యాణంలో మాత్రం మూడు సూత్రాలు ఉంటాయి. భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేశారు. సీతా రాముల కల్యాణ క్రతువును చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో భద్రాచలం వీధులు మార్మోగాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా భద్రాచలం రామయ్య ఆలయానికి

2లో..

## రామేశ్వరంలో

# నూతన శకం

**- ప్రధాని మోదీ చేతుల మీదుగా పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభం**



**చెన్నై** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తమిళనాడులోని రామేశ్వరంలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. ఆయన భారతదేశపు మొట్టమొదటి నిలువుగా ఎత్తగల రైలు సముద్ర వంతెన అయిన నూతన పాంబన్ వంతెనను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వంతెన రామేశ్వరం ద్వీపాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలువనుంది. మూడు రోజుల థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటలను ముగించుకుని ఈ ఉదయం భారత్‌కు చేరుకున్నారాయన. శ్రీలంక నుంచి భారత నౌకాదళానికి చెందిన ఎంఐ 17 ఛాపర్‌లో నేరుగా రామేశ్వరానికి వచ్చారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ల్యాండ్ అయ్యారు. కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, ఎల్ మురుగన్, తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి, కొందరు మంత్రులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం పాంబన్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. రిమోట్‌తో ఈ వంతెనను ప్రారంభించారు. ఆ వెంటనే- ఆ వంతెన వర్టికల్‌గా 72 మీటర్ల ఎత్తుకు వెళ్లింది. నౌకలు రాకపోకలు సాగించడానికి ఈ ఏర్పాటు చేశారు. మొత్తం 8,300 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. తాంబరం- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌కు జెండా ఊపారు. వాలాజపేట- రాణిపేట, విల్లుపురం- పుదుచ్చేరి, పూండియాన్‌కుప్పం- సత్యనాథపురం, చోళపురం- తంజావూరు సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ఉదయం వరకు శ్రీలంక పర్యటనలో ఉన్నారు ప్రధాని మోదీ. ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకెతో కలిసి చారిత్రాత్మక జయశ్రీ మహాబోధి ఆలయాన్ని సందర్శించారు. అనూరాధపురం రైల్వే స్టేషన్ కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన అత్యాధునిక రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ, మహో- ఒమన్‌థాయ్ రైల్వే లైన్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా రామేశ్వరానికి వచ్చారు ప్రధాని. తాంబరం- రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ మొట్టమొదటి సారిగా

2లో..

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో

# రేవంత్ భోజనం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లలో ఆనందం చూశానంటూ ట్వీట్



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తన కుటుంబసభ్యులతో సారపాక లోని బీపీఎల్ హెలిపాడ్ లో 11 గంటలకు విచ్చేశారు. భద్రాచలంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం పర్యటనలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. బూర్గంపాడు మండలం సారపాకలో ఉంటున్న బూరం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి అక్కడే భోజనం చేశారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల కూడా భోజనం తిన్నారు. అనంతరం ఆ కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

2లో..

# పోరాటం ఇంకా మిగిలే ఉంది

- కంచ గచ్చిబౌలి, హెచ్‌సీయూ పరిరక్షణకు కేటీఆర్ పిలుపు
- పర్యావరణం ప్రమాదంలో పడిందని ఆందోళన
- ప్రభుత్వం పర్యావరణంపై దాడి చేస్తోందని విమర్శలు
- భూముల అమ్మకం రద్దు చేయాలని డిమాండ్
- హెచ్‌సీయూ తరలింపు బెదిరింపులను ఖండిస్తున్నట్లు వెల్లడి




**హైదరాబాద్** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటం అపూర్వమైందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థులు చేస్తున్న నిస్వార్థ పోరాటాన్ని తక్కువ చేసే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల ఉద్యమంపై అపవాదులు వేస్తూ, పోరాట ఉద్దేశాన్ని తప్పుదోవ పట్టించే కుట్ర పన్నుతోందంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంచలన లేఖ రాశారు కేటీఆర్. రెండు పేజీల లేఖ రాసిన కేటీఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కంచ గచ్చిబౌలిని శాశ్వతంగా రక్షించేందుకు పోరాటం కొనసాగిద్దామంటూ కేటీఆర్ రాసిన బహిరంగ లేఖలో "నేను ఈ లేఖను ఓ రాజకీయ నాయకుడిగా కాదు, ప్రకృతిని ప్రేమించే ఓ పౌరుడిగా రాస్తున్నాను. మన భవిష్యత్తును పరిరక్షించాలన్న ఆశయంతో మీరు చూపిన ధైర్యం, పట్టుదల, నిస్వార్థత నన్ను ఆశ్చర్యపరిచింది. ప్రతి విద్యార్థి, పర్యావరణవేత్త, పాత్రికేయుడు, ప్రజా ప్రతినిధి, పౌరుడికి హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నాను. మీరు కంచ గచ్చిబౌలిని కాపాడేందుకు గళమెత్తిన తీరు దేశమంతటా ప్రేరణగా మారింది. మనమంతా కలసి 400 ఎకరాల అడవి ప్రాంతాన్ని రక్షించాం. ఇది 734 రకాల పుష్పవృక్షాలు, 220 రకాల పక్షులు, 15 రకాల సర్పాలు, 10 రకాల మూసలు నివసించే ప్రదేశం. ఇది కేవలం భూమి కాదని, జీవవైవిధ్యానికి ఆశ్రయం అని మనం నిరూపించాం. అయితే పోరాటం ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 400 ఎకరాల అడవిని అభివృద్ధి పేరుతో తాకట్టు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసి ఎంతో బాధగా ఉంది. ఇది అభివృద్ధి కాదు, ఇది పచ్చ హత్య. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఈ పోరాటానికి ముందు వరుసలో ఉన్నారు. వారు నిస్వార్థంగా, శాంతియుతంగా

2లో..

## తమిళంలో సంతకం పెట్టడం నేర్చుకోండి

**- ప్రధాని మోదీ సంచలనం వ్యాఖ్యలు**



**చెన్నై** తమిళనాడు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జిని ప్రారంభించారు. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో అధునాతన సాంకేతిక విధానంతో నూతనంగా ఈ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జి ప్రారంభోత్సవం అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. తమిళనాడుకు గతంలో ఎన్నడూ లేని విధంగా రైల్వే ప్రాజెక్టుల కోసం ఏడు రెట్లు నిధులు పెంచామన్నారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ప్రధాని మోదీ డీఎంకే నాయకులపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. మీరు తమిళులు అని గర్వంగా ఫీల్ అయితే కనీసం సంతకాలైనా తమిళంలో పెట్టాలని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. మరోవైపు వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని, అప్పుడే తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు.

## మురికి కూపంగా కేతకీ ఆలయ పరిసరాలు..

# మంత్రి మాటంటే లెక్కే లేదు

ఝరాసంగం, ఏప్రిల్ 6: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ పరిసరాలు కంపుకొడుతున్నాయి. ఆలయానికి అనునిత్యం తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు పార్వతీ సమేత సంగమేశ్వర స్వామివారి దర్శనానికి వస్తుంటారు. అయితే ఈ పవిత్ర క్షేత్రం ఇప్పుడు దుర్గంధంతో నిండిపోయి, భక్తులకు కన్నీళ్లు తెప్పిస్తోంది.'ఆలయ పరిసరాల్లోని వాలాద్రి వాగు నుంచి వెలువడుతున్న దుర్వాసన భక్తులను ముంచెత్తుతోంది. ఆలయం ముందు శివపార్వతుల విగ్రహాల సమీపంలో చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోగా.. దోమలు, ఈగలు, పందులు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. ఈ దృశ్యం చూస్తే ఎవరి గుండెలైనా బరువెక్కక తప్పదు. స్వామివారి సన్నిధిలో పది నిమిషాలు కూడా గడపలేకపోతున్నాం.. ఎవరికి చెప్పుకోవాలో తెలియక ముక్కును మూసుకుని వెళ్లిపోతున్నాం," అంటూ ఓ భక్తుడు ఆవేదన వ్యక్తం చేశాడు.ఒకప్పుడు ఈ ఆలయం భక్తులకు శాంతి, సంతోషాలను అందించగా, ఇప్పుడు దుర్వాసనతో వారి మనసులను కలుషితం చేస్తోంది. ఊర్లో నుండి ఆలయం వైపుకు వస్తున్న మురుగును వేరే వైపుకు దారి మళ్లించేలా చర్యలు తీసుకోని దుర్గంధం నుంచి విముక్తి కలిగించాలని భక్తులు కోరుకుంటున్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ క్షేత్రం కేవలం దుర్గంధ కేంద్రంగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. దీంతోపాటు దేవాదాయశాఖ అధికారులు స్పందించి కేతకీ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ ఆలయానికి రెగ్యులర్ కార్యనిర్వాహణ అధికారిని నియమిస్తే ఆలయ అభివృద్ధికి దోహదపడుతుందనీ కొందరు భక్తులు అభిప్రాయం.



**మంత్రి చెప్పిన మారనీ దుస్థితి..**

కేతకి సంగమేశ్వర స్వామి వారిని శనివారం శనిఅమావాస్య రోజు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ దర్శించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల పట్ల అసహనం వ్యక్తం చేసి వాటిని పరిష్కరించాలని చెప్పినా ఎక్కడికి కంపు అక్కడే ఉంది.. మంత్రి మాటలు కూడా లెక్క చేయకుండా ఆలయ నిర్వాహకుల తీరు ఆందోళన కలిగిస్తుంది.ఇదిలా ఉండగా నేడు కేతకి ఆలయ పాలక మండలి నియామకం ఉండటంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్, స్థానిక నాయకులు వస్తున్నారని తెలిసినా అధికారుల పనితీరు ముందుకు కదలట్లేదు.

## కొండాపూర్‌లో నడిరోడ్డుపై దారుణం..

# గర్భిణిని చంపేందుకు భర్త యత్నం

శేరిలింగంపల్లి, : గర్భవతిగా ఉన్న భార్యను ఆసుపత్రికి తీసుకువచ్చిన ఓ భర్త బండరాయితో మోదీ హత్య చేసేందుకు యత్నించాడు. నడిరోడ్డు మీద భార్యపై దాడి చేసి దాదాపు పది నుంచి పదిహేను సార్లు బండరాయితో మోదడంతో తీవ్ర గాయాలపాలైన మహిళ చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతుంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య మీద క్రూరంగా దాడి చేసిన నిందితుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం%ొ% వికారాబాద్‌కు చెందిన ఎండి బస్రత్ (32) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఇంటీరియర్ పనులు చేసుకుంటూ కుటుంబంతో కలిసి హఫీజ్ పేట్ పరిధిలోని ఆదిత్యనగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా 2023 జనవరిలో అజ్మీర్ దర్గాకు వెళ్లే క్రమంలో ప్రయాణంలో బస్రత్‌కు కోల్‌కతాకు చెందిన షబానా పర్వీన్(22) పరిచయం అయ్యింది. వీరి పరిచయం ప్రేమగా మారగా, 2024 అక్టోబర్‌లో పెళ్లి చేసుకున్నారు. వివాహం అనంతరం ఇద్దరు హఫీజ్ పేట్ ఆదిత్యనగర్‌లో కాపురం పెట్టగా, బస్రత్ ఇంటీరియర్ డిజైన్ పనులు చేస్తున్నాడు. పెళ్లి అనంతరం మొదట అత్తామామలతో కలిసి ఉండగా, కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. దీంతో బస్రత్, షబానా పర్వీన్‌లు స్థానికంగా వేరు కాపురం పెట్టారు. ప్రస్తుతం షబానా పర్వీన్ రెండు నెలల గర్భిణి కాగా, మార్చి 29వ తేదీన పర్వీన్‌కు వాంతులు కావడంతో కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని సియా లైఫ్ ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న తరువాత పర్వీన్‌ను ఏప్రిల్ 1వ తేదీన రాత్రి డిశ్చార్జ్ చేశారు. ఆసుపత్రి బయటకు రావడంతోనే, హాస్పిటల్ ముందే భార్యాభర్తలకు గొడవ జరిగింది. ఇద్దరి మధ్య మాటామాటా పెరుగడంతో బస్రత్ ఒక్కసారిగా తన భార్య పర్వీన్ మీద దాడికి తెగబడ్డాడు. నడిరోడ్డు మీద పెనుగులాటలో కిందపడిన భార్య మీద అక్కడే ఉన్న బండరాయితో దాడి చేశాడు. దాదాపు 10 నుంచి 12సార్లు రాయితో మోదడంతో పర్వీన్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి వెళ్లింది. చనిపోయిందని భావించిన బస్రత్ అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పర్వీన్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా పర్వీన్ పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు మియాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కోమాలో ఉన్న పర్వీన్ ప్రాణాలతో పోరాడుతుంది. పర్వీన్ కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు



చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడు బస్రత్‌ను ఈనెల 3వ తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా..?

### – ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

సూర్యాపేట : కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఏఐకు ముడిపెట్టడం హాస్యాస్పదమని.. నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూలో ఆయన మాట్లాడినట్లు ప్రకటనలో వచ్చిన విషయాలపై జగదీష్ రెడ్డి స్పందించారు.దఈ సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్ తీరు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా వుందని.. అసలు అది సీఎం స్థాయిలో జరగాల్సిన రివ్యూలా లేదని ఏద్దేవా చేశారు. సీఎం తీరుకు సామాన్య ప్రజలు సైతం నవ్వుకుంటున్నరన్నారు. అధికారులు, అనుచరులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే మంచిదిని హితువు పలికారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించడం రేవంత్ పనిగా పెట్టుకున్నాడని.. ఏఐ యూనివర్సిటీ పెడతానన్న రేవంత్ ఆ విషయంలో ముందుకు సాగుతాడా అని ప్రశ్నించారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కన్నా మీ అనుముల ఇంటెలిజెన్స్‌ను నమ్ముకోవడమే మంచిదని.. వాళ్లిచ్చే బ్రీఫ్‌ను నమ్ముకుని నవ్వులపాలవుతున్నారన్నారు. అసలు %ూ×% కంచె గచ్చిబౌలిలో పుట్టిందా.. అక్కడ ఊర కుక్కలు జింకలను చంపింది %ూ×% సృష్టేనా అని ప్రశ్నించారు. లేనివి సృష్టించడం.. తప్పుడు ప్రచారాలు చేయడం కాంగ్రెస్, రేవంత్ రెడ్డికే అలవాటన్నారు. అసలు కంచె గచ్చిబౌలి విషయంలో రాజకీయాలు మాట్లాడలేదన్నారు. ఒకవైపు రాష్ట్రం నష్టపోతుంది.. జరిగిన అభివృద్ధి అంతా వెనక్కి పోతుందని.. దీనికి తోడు జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందని బాధ తప్ప మరొకటి లేదన్నారు. చైనా, పాకిస్తాన్ యుద్ధాలకు ఇక్కడ %ూ×%కి సంబంధం ఏమిటని.. ఆ విషయం గురించి అనేక మంది మాతో చెప్పి నవ్వుకుంటున్నారని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు. ఈ విషయంలో కోర్టుకు పోతమంటే వాళ్లకు చివాట్లు తప్పవన్నారు. జబ్బును గుర్తించకుండా మందులు వాడతామన్న తీరులా రేవంత్ పోకడ ఉందని.. సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే వాళ్ళ ఆలోచన మార్చుకోవాల్సిందన్నారు. యూనివర్సిటీనే మార్చుతామన్నా రేవంత్ లీకులు కూడా అనాలోచితమేనని..




అలాంటప్పుడు అసలు ఆ కొత్తగా యూనివర్సిటీ అనుకుంటున్న దగ్గరే 400 ఎకరాలు కూడా ఇచ్చుకోవచ్చుకదా అన్నారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని.. రేవంత్ ఇప్పటికైనా తెలివితక్కువ పనులు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సూచించారు.

## బస్తీల్లో గుప్పుమంటున్న గంజాయి..

# ఎమ్మెల్యేకు మహిళల ఫిర్యాదు

బంజారాహిల్స్, : ఫిలింనగర్ బస్తీల్లో ఎక్కడ చూసినా గంజాయి మత్తులో యువకులు మునిగిపోతున్నారు. దీన్ దయాళ్‌నగర్ బస్తీలోని ఆలయ పరిసరాల్లో పగలురాత్రీ అనే తేడా లేకుండా మందుబాబులు తిష్టవేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదంటూ స్థానిక మహిళలు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను చుట్టుముట్టి తమ గోడును వెల్లబోసుకున్నారు.

శ్రీరామనవమి సందర్భంగా ఫిలింనగర్‌లోని దీన్ దయాళ్‌నగర్‌కు వచ్చిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పెద్ద సంఖ్యలో మహిళలు చుట్టుముట్టారు. తమ బస్తీలో తాగుబోతుల బెడద ఎక్కువైందని, గుడిలోనే మద్యం తాగుతూ వచ్చీపోయేవారిని వేధిస్తున్నారంటూ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పెట్రోలింగ్ పోలీసులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, మీకు ఓట్లు వేసి గెలిపించినందుకు మీరైనా పట్టించుకోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుకు కాల్ చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పోలీసుల పనితీరుపై జనం నిలదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో గంజాయి విచ్చలవిడిగా అమ్ముతుంటే మీరేం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



## వైభవంగా భద్రాద్రి సీతారాముల కల్యాణం

వచ్చారు. సీఎం దంపతులు రామయ్యకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున కూడా పట్టు వస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. ఈ కల్యాణ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, తుమ్మల నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ శాంతి కుమారి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

## రామేశ్వరంలో నూతన శకం

దీని మీదుగా రాకపోకలు సాగించనుంది. సాయంత్రం 6:10 నిమిషాలకు తాంబరం నుంచి బయలుదేరే నంబర్ 16103 ఎక్స్‌ప్రెస్ మరుసటి రోజు తెల్లవారు జామున 5:40 నిమిషాలకు రామేశ్వరం చేరుకుంటుంది. మళ్లీ సోమవారం సాయంత్రం రామేశ్వరం నుంచి బయలుదేరే నంబర్ 16104 రైలు ఆ మరుసటి రోజు తెల్లవారు జామున 3:45 నిమిషాలకు తాంబరం స్టేషన్‌కు చేరుకుంటుంది. చెంగల్పట్టు, విల్లుపురం, తిరుప్పదిపులియూర్, చిదంబరం, మైలాడుథురై, తిరువారూర్, తిరుత్తురైపూండి, పట్టుకోట్టై, అరంథంగి, కారైకుడి, శివగంగ, మనమధురై, పరమక్కుడి, రామనాథపురం మీదుగా ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది.

## తమిళంలో సంతకం పెట్టడం నేర్చుకోండి

తమిళ భాష, తమిళ సంస్కృతిని ప్రపంచ నలుమూలలా తీసుకెళ్లేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇక 21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం పంబన్ వంతెన అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉన్న కారణంగా కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఇక పంబన్ వంతెన ఆవిష్కరించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డుమ్మా కొట్టారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి మోదీ ప్రభుత్వానికి, తమిళనాడు సర్కార్ కు మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం సంచలనంగా మారింది.

## పోరాటం ఇంకా మిగిలే ఉంది

ఉద్యమాన్ని నడిపారు. వారికి నా అభినందనలు. వారితో కలసి నిలబడ్డ ప్రతి పౌరుడు, కార్యకర్త, పాత్రికేయుడికి ధన్యవాదాలు.ఈ ఉద్యమాన్ని గౌరవించాల్సిన ప్రభుత్వం బదులుగా దుష్ప్రచారాన్ని, బెదిరింపులను ప్రారంభించింది. విద్యార్థులపై నిందలు, వారి ఉద్దేశాలపై అనుమానాలు, యూనివర్సిటీని పూర్తిగా తరలించాలన్న కుట్రలు చేస్తున్నది. ఇది కేవలం ఓ విద్యాసంస్థపై దాడి కాదు ఇది ప్రజాస్వామ్యంపై, పర్యావరణంపై, మన బౌద్ధిక స్వాతంత్ర్యంపై దాడి! విద్యార్థులు విలాసాల కోసం కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, కేవలం 400 ఎకరాల అడవిని అటవీ ప్రాంతంగా కొనసాగించాలని మాత్రమే కోరుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఈ యూనివర్సిటీని "ఎకో పార్క్"గా మార్చాలన్న మాయ మాటలతో ముందుకు వస్తోంది. ఇది అసత్యంగా, మోసపూరితంగా, ప్రమాదకరంగా ఉంది. ఈ భూమి కోసం పోరాటం అంటే భూమి కోసం మాత్రమే కాదు.. అది మన భవిష్యత్తు కోసం, మన పిల్లల భద్రత కోసం. ఇప్పుడు నిలబడకపోతే, చరిత్ర ముందు కూడా మనం జవాబుదారులవుతాం. విద్యార్థులారా మీ వెంట నేనున్నాను. పర్యావరణవేత్తలారా మీ ఆత్మీయతకు నా వందనం. ప్రజలారా మీ మద్దతు కోరుతున్నాను. మనమందరం కలసి కేవలం ఈ 400 ఎకరాల భూమినే కాదు, మొత్తం యూనివర్సిటీని కూడా రక్షించాలి. మా పార్టీ ఈ లక్ష్యానికి పూర్తిగా కట్టుబడి ఉంది. యూనివర్సిటీకి హాని లేకుండా అడవిని కాపాడతాము. పర్యావరణాన్ని హానిచేసే అభివృద్ధిని అంగీకరించము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించండి, ప్రజల అభిప్రాయాన్ని పాటించండి. ఈ భూవిక్రయాన్ని శాశ్వతంగా వెనక్కి తీసుకోండి. అలా జరిగే వరకు మన ఉద్యమాన్ని శాంతియుతంగా, శక్తివంతంగా కొనసాగిద్దాం." అంటూ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో

# రేవంత్ భోజనం

ఈ మేరకు దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు తీసుకునేందుకు ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇప్పుడు ఈ బియ్యం తినేందుకు ఉపయోగంగా ఉందని లబ్దిదారుడు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలపైనా సీఎం ఆరా తీశారు. సీఎంను చూడటానికి వచ్చిన మహిళలతోనూ ఆయన కాసేపు ముచ్చటించారు. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో చెబుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఉగాది పండగ కానుకగా తెలంగాణ సర్కార్ గత వారం సన్నబియ్యం పథకం ప్రారంభించింది. రాష్ట్రంలో ఉన్న లబ్దిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తోంది ప్రభుత్వం. సూర్యాపేట జిల్లాలోని హుజుర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

## మహిళ వెంటపడి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి..

బెంగళూరు: రాత్రి వేళ వీధిలో నడిచి వెళ్తున్న మహిళలను ఒక వ్యక్తి అనుసరించాడు. ఒక మహిళను వెనుక నుంచి పట్టుకుని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 3న రాత్రి వేళ బీటీఎం లేఅవుట్ ప్రాంతంలోని ఇరుకైన వీధిలో ఇద్దరు మహిళలు నడిచి వెళ్తున్నారు. ఒక వ్యక్తి వారి వెంటపడ్డాడు. జన సంచారం లేని ఆ వీధిలో ఒక మహిళను పట్టుకుని లైంగికంగా వేధించాడు. ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ మహిళలు ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. బాధిత మహిళలు ఫిర్యాదు చేయనప్పటికీ పోలీసులు స్వయంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి


కందుకూరు, : ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లిలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులతో పాటు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని, భగవంతుని కృపకటాక్షాలు ఉట్లపల్లి గ్రామం, నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయ, శ్రీ శివపార్వతీ, నందీ గణపతి, సుబ్రహ్మణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భగవంతుని కృప ప్రజలపై ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు తీరిన సమయంలో దేవాలయాలకు వెళ్లాలని సూచించారు.

## తాగునీటి కోసం తలుపుతట్టిన వ్యక్తి..

# టీవీ సౌండ్ పెంచి మహిళను హత్య

ముంబై: ఒక వ్యక్తి తాగునీటి కోసం ఒక ఇంటి తలుపుతట్టాడు. ఇంట్లోకి ప్రవేశించిన అతడు మహిళ ఒంటరిగా ఉన్నట్లు గ్రహించాడు. టీవీ సౌండ్ పెంచి ఆమెను హత్య చేశాడు. ఫుడ్ స్టాల్ స్టార్ట్ చేసేందుకు లక్ష విలువైన ఆమె చెవి రింగులను దొంగిలించాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 20న కళ్యాణ్ ప్రాంతంలో నివసించే 60 ఏళ్ల రంజనా పటేకర్ ఇంట్లో హత్యకు గురైంది. హత్య కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను పరిశీలించారు. చివరకు నిందితుడైన 30 ఏళ్ల అక్బర్ ముహమ్మద్ షేక్ అలియాస్ చంద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రౌడీ షీటర్ అయిన అక్బర్ ముహమ్మద్ షేక్ గతంలో ఒక కేసులో అరెస్టయ్యాడని పోలీస్ అధికారి తెలిపారు. ఎనిమిది నెలల కిందట జైలు నుంచి అతడు విడుదలైనట్లు చెప్పారు. ఆ తర్వాత ఖాళీగా ఉన్న అతడు స్ట్రీట్ ఫుడ్ వ్యాపారం చేయాలని భావించాడని పోలీస్ అధికారి తెలిపారు. దీనికి డబ్బుల కోసం చోరీకి పాల్పడ్డాడని చెప్పారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న రంజనా పటేకర్‌ను గొంతు నొక్కి హత్య చేసి ఆమె చెవి రింగులు అపహరించాడని వివరించారు.

# బోడుప్పల్ లో పర్యటించిన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ



**అక్షరశోధన న్యూస్ : ఏప్రిల్ 7 మేడిపల్లి** శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని బోడుప్పల్ కార్పొరేషన్ లో మాజీ కేంద్రమంత్రి వర్యులు, మల్కాజిగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,దళిత బంధువులు సర్వే సత్య నారాయణ పర్యటించారు. ఈ మేరకు చిరకాల మిత్రుడు, జాతీయ దళిత సంఘాల నాయకులు రాపోలు రాములు స్వగృహానికి చేరుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి శు



భాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం యాదగిరి తదితరులు హాజరై సత్యనారాయణ ను ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.


# కమనీయంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**-శ్రీ నిమిషాంబికా మాత ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం**

**-దేవాలయ ట్రస్ట్ చైర్మన్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణం**

**-ధర్మకర్తలు, పలువురు ప్రముఖులు హాజరై కళ్యాణం నిర్వహించారు**









**అక్షర శోధన న్యూస్ : ఏప్రిల్ 7 హైదరాబాద్** స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సం. చైత్ర శు. ప. శ్రీ రామ నవమి పురస్కరించుకొని శ్రీ మాతా నిమిషాంబ దేవి ఆలయంలోని సీతారామచంద్ర స్వామి వార్ల కు పంచమృత అభిషేకం, విశేష అలంకరణ చేయడం జరిగింది. ఆనంతరం అభిజిత్ ముహూర్తంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ మేరకు చాలా మంది భక్తులు ఈ కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికి సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల శోభాయాత్ర ఆలయ పుర విధులలో నిర్వహించడం జరిగిందని శ్రీ మాతా నిమిషాంబ దేవి ట్రస్ట్‌బోడుప్పల్ వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శులు కె. అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్, కోశాధికారి నాంపల్లి రమేష్, ట్రస్ట్ ధర్మకర్తలు ఎస్. గౌరి శంకర్, డి. నర్సింగ్ రావు, ఎమ్. శ్రీనివాస్ రావు, ఎమ్. సాయి బాబా (శ్యామ్), డి. సతీష్, రామగిరి శ్రీకాంత్, ఎన్. శ్రీకాంత్, ఎన్ . రామకృష్ణ, బి. హిమచందర్, వై. చంద్రశేఖర్, ఎన్. మోహన్, డి. రామక్రిష్ణ, ఎన్. శ్రీధర్, వెంకట్ రాజారావు, కె. ప్రవీణ్ కుమార్, డి. నరేష్, వై. సత్యనారాయణ ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, ఉమకాంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల ఎక్స్ రోడ్ రామాలయంలో

# శ్రీ సీతారాముల కళ్యాణం

**-రామాలయం చైర్మన్ పల్లె బాల్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో కళ్యాణం**

**-మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల నాదం గౌడ్ హాజరు**



**అక్షర శోధన న్యూస్ : ఏప్రిల్ 7 మేడిపల్లి** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ వరంగల్ హైవే మెయిన్ రోడ్ చెంగిచెర్ల ఎక్స్ రోడ్లో నిర్మిస్తున్నటువంటి శ్రీ



సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ పల్లి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి అతిథులుగా



మేడిపల్లి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల నాదం గౌడ్ హాజరై సీత దేవి పరిణయానికి శ్రీరాముని కళ్యాణ మహోత్సవానికి పల్లకిలో అమ్మవారిని తీసుకెళ్లడం జరిగింది. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ, మేడిపల్లి, చెంగిచెర్ల చుట్టుపక్కల రామచంద్రస్వామి భక్తులు, ప్రజలు, నాయకులు తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి తీర్థప్రసాలను అందుకొని ప్రాప్తులయ్యారు.

## కనుల పండుగగా సాయి మారుతి నగర్

# శ్రీ సీతారాముల కళ్యాణం

**- మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, రాపోలు రాములు..**

**- మాజీ మేయర్ అజయ్, అధ్యక్షులు పాగుల, కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ హాజరు**

**- అన్నదాత, రాష్ట్ర యూత్ నాయకులు పొన్నం తరుణ్ గౌడ్ హాజరు**





**అక్షర శోధన న్యూస్ : ఏప్రిల్ 7 బోడుప్పల్** శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం చూడాలంటే అదృష్టం ఉండాలి. స్వయంగా కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మరింత పుణ్యం చేసుకొని ఉండాలి. ఎంతో భక్తితో కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందించి.. శ్రీ సీతారాముల ఘట్టాన్ని "ఔరా" అనిపించారు సాయి మారుతి నగర్ కమిటీ సభ్యులు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సాయి మారుతి నగర్ సీతారామాంజనేయ దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా కళ్యాణాన్ని వీక్షించడానికి ప్రజా ప్రతినిధులు, భక్తులు కాలనీవాసులు, ఇతర ప్రాంతాల ప్రజలు అశేష జనహాని తరలి వచ్చారు. ఈ సందర్భంగా సాయి మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు రాంబాబు సెక్రెటరీ చంద్రమౌళి ట్రెజరర్ మల్లేష్ తదితరులు మాట్లాడుతూ.. కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలతో కార్యక్రమాన్ని వీక్షించేలా చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు రాములు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాథ్ రెడ్డి, పొన్నం తరుణ్ గౌడ్, బొమ్మక్ కళ్యాణ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యూ సాయి మారుతి నగర్ అధ్యక్షులు డివి సుబ్బారెడ్డి, జనరల్ సెక్రెటరీ గిట్ల సాగర్ రెడ్డి, ట్రెజరర్ పి సంతోష్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కే నరసింహ, ఏ జ్యోతిర్లింగం తదితరులు పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులందరికీ అన్నదానం నిర్వహించిన పొన్నం తరుణ్ గౌడ్. సీతారాముల కళ్యాణం ఉత్సవంలో సుమారు 2000పైగా మంది భక్తులకు అన్నదానం నిర్వహించి అన్నదాతగా నిలిచారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం తరుణ్ గౌడ్. అన్నదానం నిర్వహించిన పొన్నం తరుణ్ గౌడ్ కి కాలనీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.


# శ్రీ మహాలక్ష్మి నగర్ రాములవారి ఆలయానికి లక్ష విరాళం అందజేత

**- 15వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిగురు రేణుక రవికుమార్..**

**- ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు**









**అక్షర శోధన న్యూస్ : ఏప్రిల్ 7 మేడిపల్లి** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ బి.ఆర్.ఎస్.పార్టీ ఇంచార్జ్ సిగురు రేణుక రవికుమార్ లు శ్రీమహాలక్ష్మి నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1,00,116/-రూపాయల విరాళం అందజేశారు. ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ సిగురు.రేణుక రవికుమార్ డివిజన్ లోని శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీ శ్రీ సీత రామాంజనేయ ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు ఆలయానికి కావాల్సిన గ్రిల్ వర్క్ నిర్మాణం కొరకు రూ. 1,00,116/- (ఒక లక్ష ఒక వంద పదహారు)రూపాయల చెక్ ని శ్రీ సీత రామాంజనేయ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం సరైన సమయంలో సుమారుగా ఒక లక్ష రూపాయలు విరాళం అందజేసి స్వామివారి కటాక్షం పొందారు. ఈ మేరకు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ సీతారామచంద్ర స్వామి శు భాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పురస్కరించుకుని సిగురు రేణుక రవి కుమార్ 15వ డివిజన్ లోని అమ్మసారి రాజిరెడ్డి నగర్, అంజయ్య ఇంక్లేవ్, టెలిఫోన్ కాలనీ , బాలచిత్తారి నగర్, క్రాంతి కాలనీలలోని సీతారామ కల్యాణ వేడుకలలో పాల్గొని భగవంతుడి ఆశీస్సులు పొందటం జరిగింది. ఈ కార్యక్రమములో 15వ డివిజన్ బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు సంతోషి రెడ్డి, ధర్మ సాగర్, గణేష్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, చంద్ర రెడ్డి, రాజిరెడ్డి , బాబు రాజ్, కట్టెల వెంకటేష్, రమేష్, కందగట్ల మహేష్, కిషోర్ రెడ్డి , ప్రశాంత్, సుధీర్, రాకేష్ రెడ్డి, మ్యాదరి మహేష్, లక్ష్మి, కర్ణాకర్ రెడ్డి, కుమారాచారి తదితరులు పాల్గొన్నారు.

# దర్గాకు దర్శనానికి వచ్చి.. అనంతలోకాలకు.. చెరువులో మునిగి వ్యక్తి మృతి

జవహర్‌నగర్, : కౌకూర్ దర్గాకు దర్శనానికి వచ్చిన ఆ కుటుంబంలో విషాదమే మిగిలింది. దర్శనానికి ముందు స్నానం కోసం చెరువులో దిగిన వ్యక్తి ఆ నీటిలోనే మునిగి మరణించాడు. జవహర్‌నగర్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ఔ% ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ గౌస్(35), భార్య ఇద్దరు పిల్లలతో కలిసి యాప్రాల్‌లోని కౌకూర్ దర్గాకు శనివారం వచ్చాడు. స్నానం చేయడం కోసం దర్గా దగ్గరలో ఉన్న చెరువులో దిగాడు. అయితే లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన

# ఘనంగా హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరు**

**అక్షర శోధన న్యూస్ : ఏప్రిల్ 7 హైదరాబాద్** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వారి కుటుంబ సభ్యులతో హాజరై ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,





కార్యకర్తలు, యువత, మహిళా సోదరా సోదరీమణులు తదితరులు హాజరై జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

# కమనీయంగా శ్రీ సీతారామ కల్యాణం

## శ్రీ విశ్వవసు ఉగాది పురస్కారాలు

**- సనాతన ఏంట్రాప్రెన్యూర్స్ అసోసియేషన్ (సీ) ఆధ్వర్యంలో సంబరాలు**

**- ఎమ్మెల్సీలు రామచంద్రరావు, వాణి దేవి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం**

**- శ్రీ విశ్వరూప హంపి పీఠాధిపతి, శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరు**










**అక్షర శోధన న్యూస్ : ఏప్రిల్ 7 హైదరాబాద్** సనాతన ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్స్ (సీ) ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం కమనీయంగా, శ్రీ విశ్వవసు ఉగాది పురస్కారాలు 2025 ఏప్రిల్ 5న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఉప్పల్ శ్రీరస్తు కన్వెన్షన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం


















సంప్రదాయానికి, ఆధ్యాత్మికతకు, సమాజ సేవకు ఓ అద్భుతమైన మేళవింపుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా శ్రీ సీతారామ స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించబడింది. సంఘ సభ్యులచే శ్రద్ధగా చేపట్టిన ఈ కల్యాణం భక్తి భావాన్ని, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ శ్రద్ధాసక్తులతో కూడిన అనుభూతిని కలిగించింది. ఈ పవిత్ర సందర్భాన్ని మరింత సాన్నిధ్యభరితంగా మార్చుతూ, శ్రీ విరూపాక్ష హంపి పీఠాధిపతి, పూజ్యపాదులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి వారు హాజరై తమ ఆనుగ్రహ భాషణం ద్వారా సభను కట్టిపడేశారు. వారు తన ప్రసంగంలో సనాతన ధర్మంలోని శాశ్వత సూత్రాలను పాటిస్తూ, భగవాన్ శ్రీరాముని జీవన సూత్రాలను అనుసరించమని ప్రతి ఒక్కరిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఉత్సవంలో భాగంగా, విశిష్ట సేవా పురస్కారాలు సమాజానికి గౌరవనీయ సేవ అందించిన ప్రముఖులకు అందజేయగా, గౌరవ పురస్కారాలు తమతమ రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు అందజేయడం ద్వారా వారికి ప్రోత్సాహం కలిగించబడింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ వాసవి డాన్స్ అండ్ మ్యూజిక్ స్కూల్ శిష్యులచే అద్భుతంగా శ్రీ అష్టలక్ష్మి నృత్య బృంద నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. పలు వ్యాపార సంస్థలచే ఏర్పాటు చేయబడిన 22కిపైగా ప్రదర్శన స్టాళ్లు సందర్శకులకు నూతన ఉత్పత్తులు, సేవలపై అవగాహన కలిగించడమే కాకుండా, ఆత్మనిర్భరతకు బలమైన ప్రేరణనిచ్చాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంఘంలోని అనేక సభ్యులు తమ శ్రమ, సమర్పణతో ముందుండి పాల్గొన్నారు. శ్రీ అమృత్ ముల్లపూడి, సత్యం శ్రీరంగం, ఎస్.బి. రామ్, చివుకుల శేషాచల శర్మ సిద్ధాంతి, డా. మోక్ష, శరణ్ కందల, ఆర్.సి. మూర్తి, పీసపాటి శ్రీనివాస్, గౌతమ్ వలివేటి, పీసపాటి శశి, శ్రీమతి శిరీష పుల్లె తదితరులు తమ అంకితభావంతో కార్యక్రమ విజయానికి విశేషంగా తోడ్పడ్డారు. శ్రీ విశ్వవాసు ఉగాది పురస్కారాలు 2025 సాంఘిక సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడంలో, సేవా రంగంలో, వ్యాపార రంగంలో మెరుగైన ప్రోత్సాహాన్ని అందించడంలో తన నిబద్ధతకు నిలువెత్తు సాక్షిగా నిలిచిందని నిర్వాహకులు తెలియజేశారు.

### - ఎమ్మెల్సీలు రామచంద్రరావు, వాణి దేవీలు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ వృత్తులలో ఉన్నటువంటి బ్రాహ్మణ సమాజాన్ని అంతట ఏకం చేసి ప్రతి సంవత్సరం సి ఆధ్వర్యంలో



ఇంత చక్కగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాని, మేము కచ్చితంగా ఈ కార్యక్రమాలకు అటెండ్ కావడంతో పాటు మా సహాయ సహకారాలు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బ్రాహ్మణ సమాజానికి ఉగాది శుభాకాంక్షలతో పాటు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

### - బ్రాహ్మణ సంఘం నాయకులు, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాట్లాడుతూ..

ముందుగా ప్రతి ఒక్కరికి ఉగాది శుభాకాంక్షలతో పాటు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం సి ఆధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమాలు నిర్వహించడం, బ్రాహ్మణ సంఘాన్ని ఏకం చేసి అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం, అందరినీ ఏకం చేయడంలో సి ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

